# ‘మోర్’ ప్రైవేటు లేబుల్ ఉత్పత్తులు



విశాఖపట్నం,న్యూస్‌లైన్ : ఆదిత్య బిర్లా గ్రూపు తన ‘మోర్’ సూపర్ మార్కెట్లలో సొంత ప్రైవేటు లేబుల్ ఉత్పత్తులను నగరంలో ప్రవేశపెట్టింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగంలో వివిధ ఉత్పత్తులను ప్రకటించింది. నగరంలోని ఒక హోటల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ రిటైల్ మార్కెటింగ్ సీఈఓ థామస్ వర్గీస్ మాట్లాడుతూ మోర్ సూపర్ మార్కెట్లలో నాణ్యతతో పాటు సరసమైన ధరలకే ఈ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఇందులో ఎన్‌రిచ్, 110%, పెంటెక్స్, ప్యారడైజ్, జెర్మెక్స వంటి బ్రాండ్లతో పాటు ఆహార రంగంలో మహాసేవర్, ఫీస్టర్స్, కిచెన్స్ ప్రామిస్, బెస్టాఫ్ ఇండియా వంటి ఉత్పాదనలున్నాయన్నారు. కొనుగోలుదార్లకు తాజా పండ్లు, కూరగాయలు అందించే ఉద్దేశంతో తమ సంస్థ రైతులతో నేరుగా ఒప్పందాలను కుదుర్చుకుందని చెప్పారు.

దేశవ్యాప్తంగా 660 మోర్ సూపర్ మార్కెట్లుండగా, విశాఖలో 30 ఉన్నాయన్నారు. నాలుగైదేళ్లలో మొత్తం వ్యాపారంలో 30-40 శాతం వాటాను ప్రైవేటు లేబుల్స్ ద్వారా పొందాలని భావిస్తున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో సంస్థ ఆపరేషన్స్ హెడ్ శశి గుమ్మ, మార్కెటింగ్ హెడ్ ఉమ తల్‌రేజాలు పాల్గొన్నారు.